మనం
కడప


# కలెక్టర్ బంగ్లాలో భోగి మంటల వేడుక



కడప జనవరి 14(మనం న్యూస్)
వై ఎస్ ఆర్ కడప,జనవరి 14: మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా.. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా.. బుధవారం వేకువ జామున వై ఎస్ ఆర్ కడప కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ భోగి మంటలు ప్రతి కుటుంబంలో కొత్తదనాన్ని.. శుభశకునాలను ఉద్భవిస్తాయని.. ఆ మంటల వెచ్చటి కాంతులు ప్రతి ఒక్కరికీ నిండైన ఆరోగ్యాన్ని, ఇమ్యూనిటీ పవర్‌ను అందిస్తాయని తెలిపారు. జిల్లాలో సంక్రాంతి పండుగ సంబరాలు ఊరూరా.. ఇంటింటా.. వెల్లివిరుస్తున్నాయని తొలిరోజు భోగితో మొదలైన సంబరాలు.. మకర సంక్రాంతి, కనుమతో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



కడప జనవరి 14: (మనం న్యూస్) తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఈ తరం వారికి గుర్తుచేస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం ఉదయం షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరై సంబరాలను ప్రారంభించారు. జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ నేతృత్వంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులు అందంగా ముస్తాబు చేశారు. భోగిమంటలు, రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, గాలిపటాల హోరు, ఎడ్ల బళ్ల చప్పుడు, సంప్రదాయ పిండి వంటలు ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యేలా చేశాయి.

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ పెరేడ్ మైదానంలో భోగి మంటను వెలిగించి సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడు యూనిఫార్మ్ లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది ఆటవిడుపుగా సంప్రదాయ దుస్తులలో తళుక్కున మెరిశారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు అధికారులు అంతా తమ కుటుంబసభ్యులతో కలిసి ఒక్కచోటకు చేరి కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు అందచేశారు.

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 'సంక్రాంతి' శోభ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్


సంక్రాంతి వేడుకలు..పోలీసులు అంతా ఒక కుటుంబంగా జరుపుకోవాలనే ఆకాంక్ష తో సంబరాలు: వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ఒక ప్రత్యేకత ఉందని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో 24 గంటలూ బిజీగా ఉండే పోలీసులు తమ కుటుంబ సభ్యులతో ఒక్కరోజైనా సంతోషంగా ఉండాలని, ఒక కుటుంబంగా పోలీసులు సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలనే తలంపుతో వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ నూతనోత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమ ణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి శ్రీ ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.సదాశివయ్య, డి.సి.ఆర్.బి సి.ఐ ఈశ్వర్ రెడ్డి, కడప నగర సి.ఐలు చిన్న పెద్దయ్య, ప్రసాద రావు, ఓబులేసు, ఎల్లమరాజు, రెడ్డెప్ప, బాలమద్దిలేటి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి మరియు ఎస్.ఐలు, ఆర్.ఐ లు శివరాముడు, శైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, కడప సబ్-డివిజన్ లోని సి.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు స్వామి నాయక్, వెంకటేశ్వర్లు, చూడామణి, శ్రీనాథ్, డబ్ల్యూఆర్ఐయస్ పావని, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగవరంలో కుటుంబ సమేతంగా టిడిపి పంతగాని నరసింహ ప్రసాద్ సందడి

ఓబులవారిపల్లి జనవరి 14 మనం న్యూస్ : తెలుగువారి లోగిళ్లలో సంక్రాంతి శోభ సంతరించుకున్న వేళ, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రముఖ నాయకులు, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తన స్వగ్రామంలో సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. బుధవారం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాలుపంచుకుని సందడి చేశారు. తన సొంత ఊరిలో, ఆత్మీయుల మధ్య పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెల్లవారుజామునే భోగి మంటలతో ప్రారంభమైన ఈ సంబరాల్లో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొని, గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, పార్టీ కార్య కర్తలు, పి ఎన్ పి యూత్ మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముక్కా దంపతులకు పెయింటింగ్ బహకరించిన పావని కన్స్ట్రక్షన్



ఓబులవారిపల్లి జనవరి 14 మనం న్యూస్:సంక్రాంతి పండగ పురస్కరించుకొని బుధవారం జనసేన పార్టీ నాయకులు కేశం శెట్టి రమేష్ ఆధ్వర్యంలో ముక్కా వారి పల్లిలోని స్వగృహం నందు సంక్రాంతి వేడుకలలో భాగంగా తిరుపతి అసోసియేషన్ ప్రెసిడెంట్ కటకం మాధవ్, కటకం జానకి రమణ లు అద్భుతమైన ముక్కా కుటుంబ సభ్యులు మరియు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆయిల్ చిత్రపటాలన్ని కానుకగా ఇవ్వడం జరిగింది. వివరాల్లోకెళితే జనసేన పార్టీ నాయకులు కేశం శెట్టి రమేష్ ఆధ్వర్యంలో ముక్క వారి పల్లిలో రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు వారి సతీమణి ముక్కా వరలక్ష్మి తనయులు ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి లకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి అనంతరం బాణసంచా పేల్చి, డప్పుల వాయిద్యాల మధ్య తిరుపతి ఆర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కటకం మాధవ మరియు కటకం జానకి రమణ లు కేశం శెట్టి బలరామయ్య లు సంయుక్తంగా చిత్రపటాలను అందజేసి అనంతరం నూతనంగా ప్రారంభించిన పావని కన్స్ట్రక్షన్ బ్రౌచర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడపజనవరి 14 ( మనం న్యూస్ ) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలనలో ఆకాంక్షిత జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లాలో.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నందుకు సంతోషంగా ఉందని.. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలకు మరిన్ని శుభాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని... మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని..కనుమ కాంతులతో పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని,కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి,అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు.ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు

# మనం దినపత్రిక యాజమాన్యానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ




రైల్వేకోడూరు, జనవరి 14, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారం నందు రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మనం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నానని అలాగే మనం దిన పత్రిక యాజమాన్యానికి వీక్షకులకు పాత్రికేయు లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా విధులు నిర్వహిస్తూ లాభాపేక్ష లేకుండా సేవే మార్గంగా భావించి విధులు నిర్వహిస్తున్న సమాజానికి నాలుగో స్తంభమైన జర్నలిజం వ్యవస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నూకా మహేశ్వర్ రెడ్డి,సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, డివి రమణ, కొప్పుల శంకరయ్య, శివారెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్రాంతి ఉత్సాహాల కలబోత

ఓబులవారిపల్లి , జనవరి 14 మనం న్యూస్:
సంక్రాంతి పండుగ వేళ యల్లాయపల్లి గ్రామం సరికొత్త హంగులతో మెరిసిపోతోంది. సర్పంచ్ జరుగు నారాయణ ప్రత్యేక చొరవతో అటు అభివృద్ధి పనులు, ఇటు సంప్రదాయ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. పండుగకు ముందే గ్రామంలోని ప్రతి వీధిని సుందరంగా తీర్చిదిద్దడం విశేషం. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్, ప్రతి గల్లీని క్లీన్ చేయించడమే కాకుండా, చీకటి వెలుగుల భయం లేకుండా రాత్రి వేళల్లో గ్రామం ధగధగలాడేలా కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా ఆయన చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం భౌతిక అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా, గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులతో మహిళలు తమ సృజనాత్మకతను చాటుకోగా, గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేసి సర్పంచ్ వారిని ఉత్సాహపరిచారు. మరోవైపు యువత కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గ్రామంలో క్రీడా స్ఫూర్తిని నింపింది. మైదానంలో యువత కేరింతల మధ్య సాగిన ఈ పోటీలు పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ, అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్న ఉద్దేశంతో సర్పంచ్ జరుగు నారాయణ చేపడుతున్న ఈ కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేకతను



సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కుంచెం సుబ్బరాయుడు, శంకరయ్య ఎంపీటీసీ పద్మావతి, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పి గంగాధర్ పాల్గొన్నారు